ప్రజా సంక్షేమమే ధ్యేయం : మంత్రి సురేఖ

కాశీబుగ్గ : లబ్ధిదారుకు జీరో కరెంటు బిల్లు ఇస్తున్న మంత్రి కొండా సురేఖ

కాశీబుగ్గ, మార్చి 1 : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ 19వ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లో వరంగల్ కలెక్టర్ పీ ప్రావీణ్య, అధికారులతో కలిసి శుక్రవారం మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా 200 యూనిట్లలోపు విద్యుత్ వాడిన లబ్ధిదారులకు జీరో బిల్లు అందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో గృహజ్యోతి పథకంలో రూ.1.45లక్షల మంది, మహాలక్ష్మీ పథకంలో రూ.1.50లక్షల మందికి లబ్ధి చేకూరనుందన్నారు. అనంతరం పలు సమస్యలపై స్థానికులు మంత్రికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, మాజీ కార్పొరేటర్ తత్తరి లక్ష్మణ్, సామంతుల ఉషశ్రీ-శ్రీనివాస్, నాయకులు గజ్జెల లింగమూర్తి, దాసరి రాజేశ్, కూచన రవీందర్, మీసాల ప్రకాశ్ పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన టీఎన్జీవోలు

హనుమకొండ/హనుమకొండ చౌరస్తా : మంత్రి కొండా సురేఖను టీఎన్జీవోస్ జిల్లా నేతలు కలిశారు. శుక్రవారం యూనియన్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి మార్చి 6న ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో జరిగే స్టాండింగ్ కౌన్సిల్ సమావేశానికి హాజరు కావాలని కోరారు. జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, కేంద్ర సంఘం నేతలు శ్యామ్‌సుందర్, భూక్యా రాము నాయక్, మోయిజ్, లక్ష్మీప్రసాద్, సలీం, రాజేశ్‌ఖన్నా, పృథ్వీ, నవీన్, అశోక్ పాల్గొన్నారు. అలాగే, వేయిస్తంభాల గుడిలో ఈ నెల 7 నుంచి 11 వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని మంత్రి కొండా సురేఖను కలిసి ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ ఆహ్వానించారు.

మృతుడి కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ

బాధితులను పరామర్శిస్తున్న ఎర్రబెల్లి

రాయపర్తి, మార్చి 1: వెంకటేశ్వర్లపల్లి పరిధిలోని శ్రీరాంనగర్‌తండాకు చెందిన భూక్యా రాములునాయక్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఈ మేరకు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శుక్రవారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పర్వతగిరి, మార్చి 1: మండలంలోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు అధికారులు తెలిపారు. బూరుగుమళ్ల, రెడ్లవాడ, కొంకపాక ఫీడర్ల పరిధిలో లైన్ల కింద ట్రీకటింగ్ చేస్తున్నందున ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

సైలానీబాబా దర్గా అభివృద్ధికి కృషి

దామెర, మార్చి 1 : మండలంలోని ఓగులాపురం శివారులోని సైలానీబాబా దర్గాను స్టేట్ ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య శుక్రవారం సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ.. దర్గాలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో దర్గా పీఠాధిపతి సైలానీబాబా పాల్గొన్నారు.

మార్కెట్‌లో మెగా ఎక్స్‌పో

ప్రదర్శనలో పాల్గొన్న రైతులు

కాశీబుగ్గ, మార్చి 1: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని మన అగ్రిటెక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన స్మార్ట్ అగ్రికల్చర్ మెగా ఎక్స్‌పో ప్రదర్శన కార్యక్రమాన్ని మార్కెట్ కార్యదర్శి క్యారం సంగయ్య ప్రారంభించారు. భారత్ వ్యవసాయ ఆధారిత దేశమని, ఉమ్మడి వరంగల్ జిల్లా అన్ని వ్యవసాయ పంటలకు నిలయమన్నారు. వ్యవసాయంలో మారుతున్న టెక్నాలజీని ప్రతి రైతు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మన అగ్రిటెక్ ఎండీ పాశికంటి రమేశ్, రైతులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **MOHAMMED YAKUB PASHA** (New Name), previously called **MOHAMMED YAKOOB PASHA** (Old Name), R/o. H.No. 3-27, Thirumalayapally Village, Rayaparthy Mandal, Warangal Dist.-506314, Telangana State, India. solemnly declare.

CHANGE OF NAME
I, **MANDA TREASA LORUHAMAH, D/o. MANDA SYDNEY,** R/o. MC-52, Manjur Nagar, Jayashankar Bhupalpally, Telangana. My mother Name is **VELPULA KARUNAVATHI** alias **MANDA KARUNAVATHI** is one and the same vide affidavit Dt. 27-02-2024 before public for all further purposes.

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

CHANGE OF NAME
★I, **KONA SRIKAR** (New Name), previously called **KONBOINA SRIKER** (Old Name), R/o. H.No. 2-5-615, Choti Masjid, Subedari, Hanumakonda Dist.-506001, T.S., India, and solemnly decalre.
NTW-16924

★**I, FARZANA SULTANA, R/o. H.No. 2-50/C,** Bhimaram, Hasanparthy Mandal, Hanamakonda, TS. I have Changed My Name as FARZANA BEGUM, W/o. Mohammed Akther Hussain.
NT-328057

B.SC NURSING ADMISSIONS

★B.Sc, Nursing (Boys & Girls) Admissions are Available 2023-2024, at MEDHA INSTITUTE of Nursing & Diagnostic Sciences, Near Relief Hospital, Paidipally, Warangal. NO EAMCET, NO NEET Only 10+2. Contact (or) Whatsapp: **8801456289 & 7675882992.**
NTW-0353

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

కేటీఆర్‌కు బీఆర్‌ఎస్ శ్రేణుల ఘన స్వాగతం

అడుగడుగునా నాయకులు, ప్రజల నీరాజనాలు

పరకాల : అంబేద్కర్ సెంటర్‌లో కార్యకర్తలకు కరచాలనం ఇస్తున్న కేటీఆర్

హసన్‌పర్తి : వంగపహాడ్ వద్ద కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న అరూరి, దాస్యం, మేయర్

పరకాల/శాయంపేట/హసన్‌పర్తి, మార్చి 1 : ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో కలిసి మేడిగడ్డ పర్యటనకు వెళ్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు పరకాల ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆయనకు మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితా రామకృష్ణ పుష్పగుచ్ఛం అందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ, మండలాధ్యక్షులు మడికొండ శ్రీను, చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, నడికూడ మండలాధ్యక్షుడు ధూరిశెట్టి చంద్రమౌళి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి పాల్గొన్నారు. అలాగే, మాజీ మంత్రి కేటీఆర్‌ను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి సన్మానించారు. మాందారి పేట స్టేజీ వద్ద బీఆర్‌ఎస్ శ్రేణులు కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికారు. ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మండలాధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. కేటీఆర్ మేడిగడ్డకు వెళ్తున్న సందర్భంగా హసన్‌పర్తి మండలం వంగపహాడ్‌లో ఔటర్ రింగ్ రోడ్డు వద్ద మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేశ్, దాస్యం వినయ్‌భాస్కర్, మేయర్ గుండు సుధారాణి ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి మేడిగడ్డకు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో నాగుర్ల వెంకటేశ్వర్లు, ఎల్లావుల లలితాయాదవ్, రాకేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

మేడిగడ్డకు తరలిన బీఆర్‌ఎస్ నేతలు

పెద్ది సుదర్శన్‌రెడ్డితో బీఆర్‌ఎస్ నాయకులు

నర్సంపేట, మార్చి 1: నర్సంపేట నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ నాయకులు శుక్రవారం మేడిగడ్డకు తరలివెళ్లారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలు మండలాల నుంచి భారీగా తరలివెళ్లారు. బీఆర్‌ఎస్ యూత్ పట్టణ అధ్యక్షుడు రాయిడి దుష్యంత్‌రెడ్డితోపాటు నాయిని వేణుచంద్, బీరం అనంతరెడ్డి, గొడిశాల అనిల్, గణేశ్ తదితరులు తరలివెళ్లారు.

వంగరలో క్షుద్రపూజల కలకలం

భీమదేవరపల్లి, మార్చి 1 : క్షుద్రపూజల నెపంతో గుర్తు తెలియని వ్యక్తులు మేకను బలి ఇచ్చిన ఘటన మండలంలోని వంగరలో శుక్రవారం కలకలం రేపింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. వంగర-మాలపల్లి రహదారిలో కల్వర్టు వద్ద క్షుద్రపూజలు చేసి మేకను బలిచ్చారు. ప్రజలు గమనించి భయాందోళనకు గురై పోలీసులకు సమాచారం చేరవేశారు. ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు ఘటనా స్థలానికి వెళ్లి మేకను బయటపడేశాడు. మూఢనమ్మకాలను వదిలి ప్రజలు చైతన్యం వైపు అడుగులు వేయాలని, ఇటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మిర్చి బస్తాలకు నిప్పంటించిన రైతు

కాశీబుగ్గ, మార్చి 1: ఎనుమాముల మార్కెట్‌లో గురువారం సాయంత్రం ఓ రైతు తన మిర్చి బస్తాలపై పెట్రోలు పోసి నిప్పంటించాడు. రైతుల కథనం ప్రకారం.. పాలకుర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన గుగులోత్ జగన్ తేజ, తాలు, బాడిగ రకం ఏడు మిర్చి బస్తాలను మార్కెట్‌కు తీసుకొచ్చాడు. గిట్టుబాటు ధర లభించక, మిర్చి అమ్మినా పెట్టుబడి వచ్చే పరిస్థితి లేకపోవడంతో మనస్తాపం చెందిన అతడు బస్తాలపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. అప్రమత్తమైన రైతులు, కార్మికులు నీళ్లు చల్లి మంటలను ఆర్పారు. మార్కెట్ కార్యదర్శి, సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. రైతు సమస్యలు తెలుసుకొని బస్తాలను కాంటా వేయించారు. దీంతో మార్కెట్‌లో స్వల్ప ఉద్రిక్తత వాతవరణం నెలకొంది.

యువకుడిపై పోక్సో కేసు

హసన్‌పర్తి, మార్చి 1: అనంతసాగర్‌కు చెందిన రామాంచ చింటు ఓ బాలికను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు శుక్రవారం సాయంత్రం అతడిపై పోక్సో కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై అశోక్‌కుమార్ తెలిపారు.

'ప్రతి రైలుకు ఐదు జనరల్ బోగీలు ఏర్పాటు చేయాలి'

హనుమకొండ, మార్చి 1 : ఎక్స్‌ప్రెస్ రైలులో ఒకటి లేదా రెండు మాత్రమే జనరల్ బోగీలు ఉండడంతో సాధారణ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అంపశయ్య నవీన్ అన్నారు. ప్రతి ట్రైన్‌లో తప్పకుండా సాధారణ బోగీలు ఉండాలని డిమాండ్ చేస్తూ ప్రధానమంత్రి దివ్య సన్నిధికి కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని భీమారంలో అంపశయ్య నవీన్ ప్రారంభించి, మొదటి ఉత్తరం రాశారు. సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రతి రైలులో ఐదు బోగీల సాధన సమితి ఏపీ కన్వీనర్ వరప్రసాదరావు, కర్ణాటక కన్వీనర్ దామోదర్, తమిళనాడు కన్వీనర్ విజయచంద్ర, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు యుగేంధర్, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర సమతా కన్వీనర్ సుమలత, తెలంగాణ సైకాలజిస్టుల సంఘం రాష్ట్ర నాయకుడు డాక్టర్ శివుడు, ఓరుగల్లు కన్జ్యూమర్ ప్రొడక్షన్ కౌన్సిల్ అధ్యక్షుడు దామోదర్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ శుభ పాల్గొన్నారు.

ఆపదమిత్రుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

హనుమకొండ సిటీ, మార్చి 1 : భూకంపాలు, తుఫాన్లు, వరదల సమయంలో స్వచ్ఛందంగా సేవ చేసేందుకు రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ ఆపద మిత్రుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు నోడల్ అధికారి భగవాన్‌రెడ్డి పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలో 200 మంది, హనుమకొండ జిల్లాలో 300 మందిని ఎంపిక చేస్తామని తెలిపారు. 18 నుంచి 40 ఏళ్ల వయసు కలిగి, కనీసం 7వ తరగతి ఉత్తర్ణులైన సేవాభావం కలిగిన స్త్రీ, పురుష అభ్యర్థులు ఈ నెల 4లోపు అగ్నిమాపక కేంద్రాల్లో దరఖాస్తు అందజేయాలని కోరారు.

సదరం క్యాంపునకు స్లాట్ బుకింగ్

హనుమకొండ/నర్సంపేట, మార్చి 1 : మార్చి నెలలో జిల్లాలోని దివ్యాంగులకు నిర్వహించే సదరం క్యాంపులకు సంబంధించి ఎంజీఎం, ప్రాంతీయ నేత్ర వైద్య శాల(ఆర్ఈహెచ్) మెడికల్ బోర్డులు షెడ్యూల్ విడుదల చేసినట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగపద్మజ తెలిపారు. శనివారం స్లాట్స్ అందుబాటులో ఉంటాయని, ఆర్థోపెడిక్, అంధత్వం, మానసిక, వినికిడి లోపం ఉన్నవారు మీ సేవ కేంద్రాల్లో బుక్ చేసుకోవాలని సూచించారు. అలాగే, నర్సంపేట పట్టణంలో ఈ నెల 16, 19, 21 తేదీల్లో సదరం క్యాంపులు నిర్వహించనున్నట్లు దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నూకల కృష్ణమూర్తి తెలిపారు. ఈ మేరకు కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వగా అధికారులను ఆదేశించినట్లు ఆయన పేర్కొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా : మాట్లాడుతున్న ఎమ్మెల్యే

హనుమకొండ చౌరస్తా, మార్చి 1 : పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండలోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 'ఫిన్ టెక్ ది ఇంక్లూజివ్ స్ట్రాటజీ ఫర్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్' అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేడీసీ అభివృద్ధికి కృషి చేస్తానని, రూ.10 లక్షల విలువైన స్టూడెంట్ డెస్కులను అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం కేయూ ప్రొఫెసర్ రాజేందర్ ఉపన్యాసం ఇచ్చారు. ప్రిన్సిపాల్ రాజారెడ్డి అధ్యక్షత జరిగిన సదస్సులో పూర్వవిద్యార్థి బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, విశ్రాంత అధ్యాపకులు సోమిరెడ్డి, భాస్కరరావు, అధ్యాపకులు మల్లయ్య, రమేశ్, వినోదర్‌రావు, లింగారెడ్డి, పావని, సుజాత, రూన్సీరాణి, రాజీరు, నవీన్, స్వర్ణలత, సునీతారాణి, బాలచందర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం..

న్యూశాయంపేట : 49వ డివిజన్‌కు చెందిన మాలోత్ ప్రశాంత్ కరెంటు షాక్‌తో చనిపోగా అతడి భార్య సునీతకు విద్యుత్ శాఖ నుంచి మంజూరైన రూ.4.50 లక్షల చెక్కును ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అందజేశారు. కార్పొరేటర్లు మానస-రాంప్రసాద్, జక్కుల రవీందర్ యాదవ్, రాజ మల్లారెడ్డి పాల్గొన్నారు.

కాజీపేటను అభివృద్ధి చేస్తా..

కాజీపేట : కాజీపేటను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రశాంత్ నగర్‌లో రూ.1.50కోట్లతో నిర్మించనున్న సీసీ డ్రైనేజ్‌కు శంకుస్థాపన చేశారు. దర్గా కాజీపేటలో గృహజ్యోతి కార్యక్రమం ప్రారంభించారు. సింగారపు కుమార్ విద్యుదాఘాతంతో చనిపోగా అతడి తండ్రి శ్రీనివాస్‌కు రూ.4.50లక్షల ప్రమాద బీమా చెక్కు అందజేశారు.

రేపు పల్స్‌పోలియోను విజయవంతం చేయాలి

ఖిలావరంగల్, మార్చి 1: వరంగల్ జిల్లాలో ఆదివారం నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఆమె పల్స్‌పోలియో నిర్వహణపై సమీక్షించారు. జిల్లాలో 2,15,662 ఇండ్లలో 75,277 మంది ఐదేళ్ల వయస్సు కలిగిన పిల్లలకు పోలియో చుక్కలు వేయాలన్నారు. రేపు పోలియో బూత్ కేంద్రాల్లో, ఈ నెల 4, 5న మిగిలిన పిల్లలందరికీ ఇంటింటికీ వెళ్లి చుక్కల మందు అందించాలని సూచించారు. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు, మార్కెట్లలో 13 ట్రాన్సిట్ బూత్‌లను ఏర్పాటు చేసి, ప్రయాణంలో ఉన్న పిల్లలకు ఇమ్యూనైజ్ చేయడానికి చర్యలు తీసుకున్నామన్నారు. సమీక్షలో డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటరమణ, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాశ్, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాలరావు, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఆర్డీవో కౌసల్యాదేవి, మెప్మా అధికారి రేణుక, ఆర్టీసీ డిపో మేనేజర్ లక్ష్మి పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న నిట్ డైరెక్టర్ బిద్యాదర్ సుబుధి

నిట్‌లో అంతర్జాతీయ సదస్సు

హనుమకొండ చౌరస్తా, మార్చి 1 : ఎనర్జీ గ్రిడ్‌లు దేశానికి అవసరమని నిట్ డైరెక్టర్ బిద్యాదర్ సుబుధి అన్నారు. నిట్‌లో 'సస్టైనబుల్ పవర్ అండ్ ఎనర్జీ రీసెర్చ్-2024' అంతర్జాతీయ సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ ఒప్పందాలలో వివరించిన ప్రతిష్ఠాత్మక లక్ష్యాలను సాధించడానికి మన దేశం ప్రయత్నిస్తున్నదన్నారు. మూడు రోజుల పాటు 10 కీలక సమావేశాలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో గ్రిడ్-ఇండియా డైరెక్టర్ (సిస్టమ్ ఆపరేషన్) రాజీవ్ పోర్వాల్, న్యూఢిల్లీ ఐబీటీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రొఫెసర్ భీమ్‌సింగ్, హిటాచీ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ అకిలూర్ రెహమాన్, డీన్ ఆర్ అండ్ డీ ప్రొఫెసర్ వీటీ సోమశేఖర్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ బీఎల్ నర్సింహరాజు పాల్గొన్నారు.

గ్యారెంటీలు అమలు చేయకపోతే ప్రజలే దించేస్తరు..

- రెండు నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పు రూ.10వేల కోట్లు
- కరీంనగర్ ఎంపీ బండి సంజయ్

కమలాపూర్, మార్చి 1 : ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలే దించేస్తారని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. శుక్రవారం కమలాపూర్‌లో ప్రజాహిత యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను మోసం చేస్తున్నదన్నారు. ఇంకా ఇరవై రోజులే గడువు ఉన్నదని, ఎన్నికల కోడ్ వస్తున్నదని, ఆరు గ్యారెంటీలు అమలు చేయకపోతే ఊరుకునేది లేదన్నారు. ఐదు వందలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ మహిళల పేరిట కనెక్షన్ ఉంటేనే ఇస్తామని మెలిక పెట్టి 50లక్షల కుటుంబాలకు సబ్సిడీ ఎగ్గొట్టేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. రెండు వందల యూనిట్లు ఉచిత కరెంటు తెల్లరేషన్ కార్డు ఉన్న వారికే ఇస్తామనడం సరికాదన్నారు. రెండు నెలల్లోనే రూ.10వేల కోట్ల అప్పు చేసి తెలంగాణ భవిష్యత్ తరాలపైన భారం మోపుతోందన్నారు. బీజేపీ హామీలను అమలు చేయాలని కొట్లాడుతుంటే, కాంగ్రెస్ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అని తప్పించుకునేందుకు చూస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

వరంగల్ సెంట్రల్ జైలు అధికారికి అవార్డు

కరీమాబాద్, మార్చి 1: దేశంలోని పలు జైళ్ల శాఖ అధికారులతో కలిసి ప్రిసన్స్ ఆక్ట్ 1894ను సవరించి నూతన ఆక్ట్ 2023ను తయారు చేసినందుకు ప్రాంతీయ జైళ్ల శాఖ అధికారి, వరంగల్ రేంజ్, కేంద్ర కారాగారం పర్యవేక్షణ అధికారి సంపత్‌కు డైరెక్టర్ జనరల్ బ్యూరో ఆఫ్ పోలీస్ రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ న్యూ ఢిల్లీ వారు గురువారం గోల్డెన్ డిస్క్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు.

పింఛన్ అందించండి మహాప్రభో..

- ఖానాపురం లిస్టులో చిలుకమ్మనగర్ లబ్ధిదారుల పేర్లు
- నెలనెలా పింఛన్ కోసం 20 కి.మీ. ప్రయాణం
- నెలకు రూ. 400 వరకు ఆటో చార్జీలు
- సమయానికి డబ్బులు అందక అవస్థలు

ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన లబ్ధిదారులు

ఖానాపురం, మార్చి 1 : పింఛన్ అందించండి మహాప్రభో.. అంటూ పలువురు ఆసరా పింఛన్ లబ్ధిదారులు అధికారులను ప్రాధేయపడుతున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా నాలుగు రోజులుగా కార్యాలయం చుట్టూ తిరుగున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. చిలుకమ్మనగర్‌కు చెందిన మల్లమ్మ, కాంతమ్మ, సోమేశ్వర్‌రావు, కొమురయ్య, లక్ష్మయ్య, రాంచంద్రు, పొట్టయ్య, డీప్‌లాల్‌కు కొత్తగా వృద్ధాప్య పింఛన్లు మంజూరయ్యాయి. కానీ, వారి పేర్లు చిలుకమ్మనగర్‌లో కాకుండా ఖానాపురం జాబితాలో ఉన్నాయి. దీంతో వారు ప్రతి నెలా ఖానాపురం వచ్చి పింఛన్ తీసుకుంటున్నారు. అయితే, ప్రతినెలా పింఛన్లు పంపిణీ చేయాల్సిన పోస్టాఫీసు సిబ్బంది నెలకోసారి మారుతుండడంతో లబ్ధిదారులకు ఇబ్బందికరంగా మారింది. మూడు నెలల నుంచి ముగ్గురు పోస్టాఫీసు సిబ్బంది మారారు. దీంతో ఏ నెలా ఎవరూ పింఛన్ ఇస్తారో తెలియని పరిస్థితి. చిలుకమ్మనగర్‌కు చెందిన 8 మంది లబ్ధిదారులు ప్రతినెలా మూడు నుంచి నాలుగు రోజులు తిరిగితేగాని పింఛన్ల డబ్బులు చేతికి అందడం లేదు. మండలకేంద్రానికి 20 కిలో మీటర్ల దూరంలో ఉన్న చిలుకమ్మనగర్ నుంచి 8 మంది లబ్ధిదారులు ప్రతినెలా ఆటోను అద్దెకి తీసుకొని వచ్చిపోతున్నారు. ఒకసారి వెళ్లొస్తే ఒక్కో లబ్ధిదారుడికి రూ.100 చొప్పున ఆటో చార్జీలు అవుతున్నాయి. ప్రతినెలా మూడు నుంచి నాలుగుసార్లు పింఛన్ డబ్బుల కోసం తిరుగుతుండడంతో రూ.300 నుంచి రూ.400 వరకు ఖర్చు అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిబ్రవరి నెల పింఛన్ కోసం ఐదుసార్లు కార్యాలయానికి వచ్చినట్లు లబ్ధిదారులు తెలిపారు. అయినా పింఛన్ ఇచ్చే వారు కరువయ్యారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తమ పేర్లను చిలుకమ్మనగర్‌కు మార్చాలని వేడుకుంటున్నారు.

రెండో రోజు ఆదాయం రూ. 2.98కోట్లు

శుక్రవారం 205 హుండీల లెక్కింపు
రెండు రోజుల్లో ఆదాయం రూ. 6.13 కోట్లు

మేడారం హుండీలను లెక్కిస్తున్న సిబ్బంది

వరంగల్, మార్చి 1 : మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర హుండీల లెక్కింపు కొనసాగుతోంది. హనుమకొండలోని టీటీడీ కల్యాణ మండపంలో శుక్రవారం దేవాదాయ అధికారుల పర్యవేక్షణలో 71 హుండీలను లెక్కించారు. రెండో రోజు రూ. 2 కోట్ల 98లక్షల 35 వేల ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. రెండు రోజుల్లో రూ.6 కోట్ల 13 లక్షల 75 వేల ఆదాయం వచ్చిందని చెప్పారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మేడారం జాతరలో ఏర్పాటు చేసిన 518 హుండీల్లో ఇప్పటి వరకు 205 హుండీలను లెక్కించారు. ఇంకా 313 హుండీలను లెక్కించాల్సి ఉంది. ప్రస్తుతం నోట్లను మాత్రమే లెక్కిస్తున్నారు. నాణేలను తర్వాత లెక్కించనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటు హుండీల్లో భక్తులు వేసిన బంగారం, వెండి వస్తువులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హుండీలో భద్రపరుస్తున్నారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీకాంతరావు, తాడ్వాయి తహసీల్దార్ తోట రవిందర్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత, మేడారం జాతర ఈవో రాజేంద్రం, మేడారం జాతర పూజారులు పాల్గొన్నారు.

'ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలి'

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

హనుమకొండ చౌరస్తా, మార్చి 1: నిరుద్యోగులకు ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ నిర్వహిస్తున్న పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం ఆయన కరపత్రాలను ఆవిష్కరించారు. ఉమ్మడి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కులాలకు చెందిన అభ్యర్థులు tsstudycircle.co.in వెబ్‌సైట్ ద్వారా 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, అర్హులకు ఆర్ట్స్ కాలేజీలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామన్నారు. మెరిట్ ఆధారంగా ప్రవేశం కల్పించి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎస్సీ స్టడీ సర్కిల్ గౌరవ సంచాలకుడు కొంగరు జగన్‌మోహన్, ఎస్ వెంకటేశ్వర్లు, మధు, డాక్టర్ చంద్రరావు ఉన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

గిర్మాజీపేట/హనుమకొండ సిటీ, మార్చి 1 : ఇంటర్మీడియట్ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఫస్టియర్ ఇంగ్లిష్ పరీక్షకు శుక్రవారం 324 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు వరంగల్ డీఐఈవో కాక మాధవరావు ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్, వొకేషన్ కోర్సుల్లో 6,350 మందికి 6,026 మంది హాజరైనట్లు పేర్కొన్నారు. సంగెం, గీసుగొండ ప్రభుత్వ కళాశాలలను తనిఖీ చేసినట్లు వెల్లడించారు. అలాగే, హనుమకొండ జిల్లాలో ఫస్ట్ ఇయర్ పరీక్షకు 584 మంది గైర్హాజరైనట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి ఏ గోపాల్ తెలిపారు. జనరల్, వొకేషనల్ కలిపి 19,942 మంది హాజరు కావాల్సి ఉండగా, 19,358 మంది విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు.

యాట్ల స్రవంతికి డాక్టరేట్

మంచిర్యాలటౌన్, మార్చి 1: కేయూ వృక్షశాస్త్ర విభాగ పరిశోధకురాలు యాట్ల స్రవంతి డాక్టరేట్ అందుకున్నది. ఇటీవల కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య నర్సింహాచారి ఆమెకు డాక్టరేట్ ప్రదానం చేశారు. 'ఇన్‌విట్రో క్లోనల్ ప్రొపగేషన్ అండ్ జెనెటిక్ ఫెడిలిటీ ఇన్ సెమికార్పస్ అనకార్డియమ్ ఎల్.ఎఫ్' అంశంపై ఆచార్యులు ఎండీ ముస్తఫా పర్యవేక్షణలో స్రవంతి తన పరిశోధనను పూర్తి చేశారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలోని పిట్టలవాడకు చెందిన స్రవంతి ఏకశిల పబ్లిక్ స్కూల్ లో 10వ తరగతి పూర్తి చేసింది. కాకతీయ జూనియర్ కాలేజీలో ఇంటర్, సాయిరాం డిగ్రీ కాలేజీలో డిగ్రీ, కరీంనగర్‌లోని ఎస్ఆర్ఎం కాలేజీలో పీజీ పూర్తి చేశారు. ప్రస్తుతం పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఈ సందర్భంగా స్రవంతిని బోధన, బోధనేతర సిబ్బంది అభినందించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి

ఖిలావరంగల్, మార్చి 1: బొల్లికుంటలోని రైతు వేదిక భవనంలో గాడిపల్లి, స్తంభంపల్లి, వసంతపూర్, దూపకుంట, ఆదర్శనగర్, గరీబ్‌నగర్ గ్రామాలకు చెందిన 49 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంలో లబ్ధిదారులకు చెక్కుల పంపిణీలో నిర్లక్ష్యం చేయొద్దని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గద్దె బాబు, పీఏసీఎస్ వైస్ చైర్‌పర్సన్ సోల్తీ భూమాత పాల్గొన్నారు.

పొలాలకు నీరందక రైతుల ఇక్కట్లు

కెనాల్‌లో నీటికి అడ్డుకట్ట వేస్తున్న రైతులు

చెన్నారావుపేట, మార్చి 1: మండలంలోని జల్లి గ్రామ శివారులో సాగు చేసిన పంట పొలాలకు నీరందక ఇక్కట్లకు గురవుతున్నట్లు రైతులు జక్క కుమారస్వామి, జెట్టబోయిన స్వామి తెలిపారు. యాసంగి పంటలకు ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా నీరు అందుతుందనే నమ్మకంతో వరి నాట్లు వేశామని చెప్పారు. వరి పొట్ట దశకు చేరుకున్న సమయంలో నీరు సరిగా అందక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, కెనాల్‌లో ఉన్న నీటిని తమ పంట పొలాలకు అందించేందుకు శుక్రవారం అడ్డుకట్ట వేసి మళ్లించుకున్నట్లు తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి పొలాలకు నీరు అందించాలని అన్నదాతలు కోరారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ జ్యోతి

హనుమకొండ, మార్చి 1 : హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల 100 సంవత్సరాల చరిత్రలో మొట్టమొదటి మహిళా ప్రిన్సిపాల్‌గా ప్రొఫెసర్ సుంకరి జ్యోతి శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ.. కళాశాల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తానని, బోధన, పరిశోధన మౌలిక వసతుల కల్పనకు తీసుకుంటానని పేర్కొన్నారు. కాగా, జ్యోతి ఆర్ట్స్ కళాశాలలో 1992 -95 వరకు బీఎస్సీ అభ్యసించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎంఎస్సీ ఆర్గానిక్ కెమిస్ట్రీలో పట్టా పొందారు. 2006లో కేయూ నుంచి ఎమ్మెస్సీ ఇన్ ఆర్గానిక్ కెమిస్ట్రీలో పీహెచ్‌డీ చేశారు. అలాగే వైస్ ప్రిన్సిపాల్‌గా సామాజిక శాస్త్ర విభాగం అధ్యాపకుడు పుల్లా రమేశ్ బాధ్యతలు స్వీకరించారు. ప్రిన్సిపాల్ జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రమేశ్‌కు అసిస్టెంట్ రిజిస్ట్రార్ సరళ, మాధవి, అధ్యాపకులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కేయూ బయోకెమిస్ట్రీ విభాగాధిపతిగా మధుకర్‌రావు

హనుమకొండ చౌరస్తా : కేయూ బయోకెమిస్ట్రీ విభాగాధిపతిగా కే మధుకర్‌రావును నియమిస్తూ రిజిస్ట్రార్ మల్లారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మధుకర్‌రావు 2007లో కేయూ బయో కెమిస్ట్రీ విభాగంలో అధ్యాపకుడిగా విధుల్లో చేరారు. గతంలో యూనివర్సిటీ హాస్టల్స్ జాయింట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.